నొక్కఁడు చిర-జీవియగు ప్రభు పాపి జీవులఁ - గావఁ దనుఁ జావునకు నొడఁబడి ॥యుదయించి॥

2. యూదుల నడుమన్ - బెక్కగు భేదా - భేదముల్ బొడమన్ = వాదించి ప్రభు రాకఁ - గాదంచు మది నెంచి = మీదుఁ జూడని వారి కారుండ వారుండై స్వీయ జనులకు మెదమగు రొత్తంగ [1]మధ్యనుఁ - డౌ దయాళుఁడు ప్రాణ మిడుటకు ॥నుదయించి॥

- పురుషోత్తమ చౌదరి

## 108 బాలయేసునకు స్వాగతము

రా - కమాసు తా - త్రిపుట

కొనియాడఁ దరమె నిన్ను - కోమల హృదయ - కొనియాడఁ దరమె నిన్ను = తనరారు దినకరుఁ - బెనుతారలను మించు - ఘనతేజమున నొప్పు - కాంతిమంతుఁడ వీవు ॥కొనియాడ॥

1. ఖెరుబులు సెరుపులు - మరి దూతగణములు = నురుతరంబుగఁ గొలువ - నొప్పు శ్రేష్ఠుఁడ వీవు ॥కొనియాడ॥

2. సర్వలోకంబులఁ - బర్వు దేవుఁడ వయ్యు = నుర్వి స్త్రీ గర్భాన - నుద్భవించితి వీవు ॥కొనియాడ॥

3. విశ్వమంతయు నేలు - వీరాసనుఁడ వయ్యుఁ = పశ్వాళితోఁ దొట్టిఁ - పండియుంటివి నీవు ॥కొనియాడ॥

4. దోసంబులను మడియు - దాసాళిఁ గరుణించి = యేసు పేరున జగతి కేగుదెంచితి నీవు ॥కొనియాడ॥

5. నరులయందునఁ గరుణ - ధర సమాధానంబు = చిరకాలమును మహిమ పరఁగఁ జేయుదు వీవు ॥కొనయాడ॥

6. ఓ యేసు పొన్పుగ - నా యాత్మఁ జేకొని = శ్రేయముగ బవళించు శ్రీకర వరసుత ॥కొనియాడ॥

- వంతగాని పరదేశి

[1]నా.



## 109 కరుణగల రక్షకుడు

రా - బిలహరి తా - త్రిపుట

చింత లేదిఁక యేసు పుట్టెను - వింతగను బేత్లెహేమందునఁ = చెంత జేరను రండి సర్వజనాంగమా - సంతస మొందుమా ॥చింత॥

1. దూత తెల్పెను గొల్లలకు శుభ - వార్త నా దివసంబు వింతగా - ఖ్యాతి మీరఁగ వారు యేసును గాంచిరి - స్తుతు లొనరించిరి ॥చింత॥

2. చుక్కఁ గనుగొని జ్ఞాను లెంతో - మక్కువతో నా ప్రభుని గను గొన = చక్కఁగా బెత్లెముపురమున జొచ్చిరి - కానుక లిచ్చిరి ॥చింత॥

3. కన్యగర్భమునందుఁ బుట్టెను - కరుణగల రక్షకుఁడు క్రీస్తుఁడు = ధన్యులగుటకు రండి వేగమె దీనులై - సర్వమాన్యులై ॥చింత॥

4. పాప మెల్లను పరిహరింపను - పరమ రక్షకుఁ డవతరించెను = దాపుఁ జేరిన వారి కిడుఁ గడు భాగ్యము - మోక్షభాగ్యము ॥చింత॥

- ఎన్.డి. ఏబెల్

## 110 యేసు జన్మము

రా - హరికాంభోజి తా - త్రిపుట

పుట్టె యేసుఁడు నేఁడు - మనకు - పుణ్యమార్గము జూపను = పట్టి యయ్యెఁ బరమ గురుఁడు - ప్రాయశ్చిత్తుఁడు యేసుడు ॥పుట్టె॥

1. ధరఁ బిశాచిని వేఁడిన - దు - ర్నరులఁ బ్రోచుటకై యా = పరమవాసి పాపహరుఁడు - వరభక్త జన పోషుఁడు ॥పుట్టె॥

2. యూద దేశములోను - బేత్లె - హేమను గ్రామమున = నాదరింప నుద్భవించె - నధములమైన మనలఁ ॥బుట్టె॥

3. తూర్పు జ్ఞానులు కొందఱు - పూర్వ - దిక్కు చుక్కను గాంచి = సర్వోన్నతుని మరియు కొమరుని - కర్పణము లిచ్చిరి ॥పుట్టె॥

- ఫెలిక్స్‌ఆంధ్రు